# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 23-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 192 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## జీ -23 నేతలతో భేటీ అయిన సోనియా గాంధీ.. త్వరలో మరోసారి

న్యూఢిల్లీ, మార్చి 22:జీ 23 అసంతృప్త నేతలతో కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ తన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఆనంద్ శర్మ, మనీశ్ తివారీ మాత్రమే హాజరయ్యారు. మరో సారి కూడా ఈ సమావేశాన్ని సోనియా నిర్వహిస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల్లో జీ 23 గ్రూపుకు చెందిన నేతలందరితో సమావేశం కావాలని సోనియా నిర్ణయించుకున్నారు. పార్టీ పటిష్ఠత, పార్టీ నిర్మాణంతో పాటు పార్టీతో వీరికి ఏర్పడ్డ గ్యాప్‌ను కూడా పూరించడంపై సోనియా వీరితో చర్చించారు.

జీ 23 గ్రూపుకు చెందిన నేతలతో సోనియా గాంధీ సమావేశం కావడం ఇది రెండోసారి. కొన్ని రోజుల క్రితమే జీ 23 గ్రూపులో కీలక వ్యక్తి అయిన గులాంనబీ ఆజాద్‌తో సోనియా భేటీ అయ్యారు. పార్టీ పటిష్ఠతపై ఇరువురూ చర్చించారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని తామెన్నడూ ప్రశ్నించలేదని, కాంగ్రెస్‌కు ఒకరే అధ్యక్షులు ఉంటారని ఆజాద్ పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయకుండా మాపై నిందలా ?

హైదరాబాద్, మార్చి 22:యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రిని కోరుతామని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి. పంజాబ్ లో మద్దతు ధరకు వరి ధాన్యం కొంటున్నట్టు తెలంగాణ రాష్ట్రం ధాన్యం కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీలు,మంత్రులు,అధికారులు, అందరం కలిసి కేంద్ర మంత్రిని కలుస్తామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో వాస్తవలకు విరుద్ధంగా కేంద్ర మంత్రి మాట్లాడుతున్నారని అన్నారు.

పట్టిచ్చిన బియ్యం తమ దగ్గర ఎందుకు పెట్టుకుంటామని ప్రశ్నించారు. రాష్ట్రం పట్టిచ్చిన బియ్యంను కేంద్రమే తీసుకువెళ్లాలని అన్నారు. కానీ తీసుకు వెళ్లకుండా ఉల్టా మమ్ములను అనడం విడ్డురంగా ఉందన్నారు. రైల్వే రేకులను సమకూర్చుమంటే సమకూర్చలేదని, మళ్ళీ తమపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రుల నుండి స్పష్టమైన హామీ రాకపోతే మా భవిష్యత్ కార్యాచరణను ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రకటించారు దానికి అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంపీలు ఢిల్లీకి చేరుకున్నారన్న మంత్రి నిరంజన్ రెడ్డి.. ఇవాళ తనతోపాటు మంత్రులుపువ్వాడా అజయ్,ప్రశాంత్ రెడ్డి,గంగుల కమలాకర్ వెళ్తున్నట్లు చెప్పారు.

## 125ఏళ్ల యోగా గురువుకి పద్మశ్రీ - సాష్టాంగ నమస్కారం చేసిన స్వామి





న్యూఢిల్లీ, మార్చి 22:నేటి కాలంలో 30ఏళ్లు దాటితే చాలు షుగర్లు, బీపీలు వచ్చి పడుతున్నాయి. ఇన్నేళ్లు బతుకుతామని ఖచ్చితంగా చెప్పలేం. అయితే 125ఏళ్ల యోగా గురువు ఏకంగా సాష్టాంగ నమస్కారం చేసి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. 125 ఏళ్ల స్వామి శివానందకి రాష్ట్రపతి భవన్ దర్బార్ హాల్ లో అతిథులు నించుని చప్పట్లతో తమ గౌరవాన్ని చాటారు. కానీ దీని కంటే ముందే స్వామి శివానంద తన వినయాన్ని చాటుకున్నారు. అంత పెద్ద వయసులో ఉండి కూడా పద్మశ్రీ పురస్కారాన్ని తీసుకోవడానికి ముందు ప్రధాని నరేంద్రమోడీకి సాష్టాంగ నమస్కారం చేశారు. ప్రధాని మోడీ సైతం కుర్చీ నుంచి లేచి రెండు చేతులు నేలపై ఆనించి ప్రతి నమస్కారం తెలియజేశారు. అనంతరం స్వామి శివానంద రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఉన్న వైపు వెళ్లి ఆయనకు సైతం సాష్టాంగ నమస్కారం చేశారు. దీంతో రాష్ట్రపతి స్వయంగా వచ్చి స్వామిని పైకి లేవదీశారు. అనంతరం అవార్డును ఇచ్చి సత్కరించారు. హృదయాన్ని హత్తుకుంటోంది. కాశీకి చెందిన 125 ఏళ్ల యోగా గురు, స్వామి శివానంద యోగా రంగంలో చేసిన విశిష్ఠ సేవలకు గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు"అంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం





(మార్చి 23 ఉపకులపతి, నేత, నూకల నరోత్తం రెడ్డి జయంతి....)

–రాధశ్రీ

సెల్: 9494481210

## పెరిగిన ధరలను నిరసిస్తూ ఉభయ సభల్లోనూ విపక్ష నేతల ఆందోళనలు



న్యూఢిల్లీ, మార్చి 22:ఎట్రో, డీజిల్, వంటగ్యాస్‌పై పెరిగిన ధరలను నిరసిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో ఆందోళన నిర్వహించారు. ఈ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, తృణమూల్‌తో సహా ఇతర పార్టీ నేతలు ఆందోళన చేయడంతో రాజ్యసభ మంగళవారం రెండు సార్లు వాయిదా పడింది. ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విపక్షాల సభ్యులు స్పీకర్‌లోని వెల్ దగ్గరికి వచ్చి నినాదాలు చేశారు. ప్లకార్డులు చేత పట్టుకొని, వెల్ దగ్గరికి వచ్చి, నినాదాలు చేశారు. మొదటి సారి వాయిదా పడ్డ తర్వాత సభ మళ్లీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ప్రసాద్ ప్రశ్నోత్తరాలకు సమాయత్తమయ్యారు. ప్రతిపక్ష నేతలెవ్వరూ సభా నిర్వహణకు అడ్డురావొద్దని విజ్ఞప్తి చేశారు. ఆయా పార్టీల సభ్యులు సీట్లలో కూర్చునేలా చూడాలని ఆయా ఫ్లోర్ లీడర్లను డిప్యూటీ చైర్మన్ సూచించారు. అయినా సభ్యులు వినలేదు. దీంతో డిప్యూటీ చైర్మన్ మరోసారి సభను వాయిదా వేశారు.

ఇక లోక్‌సభలోనూ ఇదే విధంగా ప్రతిపక్ష నేతలు తమ నిరసనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్, ఎన్సీపీ సభ్యులు పెరిగిన ధరలపై చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఈ విషయాన్ని ప్రస్తావించాలని స్పీకర్ ఓం బిర్లా వారికి సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, ఎన్సీపీ నేతలు మండిపడ్డారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాం : మంత్రి తలసాని



హైదరాబాద్, మార్చి 22:రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

ఈ నెల 26 వ తేదీన జరగనున్న వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడి ఎన్నికలలో టీఆర్ఎస్ కార్మిక విభాగం తరఫున పోటీలో ఉన్న రాంబాబు యాదవ్ మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించబడుతున్నాయి.

టీఆర్ఎస్ అనుబంధ సంఘం అభ్యర్థి రాంబాబు యాదవ్ నిచ్చెన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే ఉద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పారు. రాంబాబు యాదవ్ ఇంతకుముందు కూడా ఒకసారి అధ్యక్షుడిగా పని చేసినందున ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు.

## ఇరిగేషన్ ప్రాజెక్ట్ పై కలెక్టర్ సమీక్ష - పాల్గొన్న ప్రభుత్వ అధికారులు



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 22: చిన్నకాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెండింగ్ భూసేకరణ పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఓఎస్డి మనోహర్ తో కలిసి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై ఇరిగేషన్, రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై రెవిన్యూ, ఇరిగేషన్, ల్యాండ్ సర్వే అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న చిన్నకాలేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూసేకరణపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిసారించి వేగవంతం చేసిందని అన్నారు. గతంలో సేకరించి ఇరిగేషన్ శాఖకు అందజేసిన భూమికి పెగ్ మార్క్ ఏర్పాటుచేసేందుకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మూలంగా పంప్ హౌస్ ఏర్పాటు .. పైపులైన్ల ఏర్పాటు, కాలువల నిర్మాణానికి అవసరమైన పట్టా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల గుర్తింపు సర్వే త్వరలో చేపడతామని తెలిపారు. చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా కాటారం కొత్తచెరువును నింపి వానకాలం పంటలకు నీరు అందేలా చర్యలు చేపడతామని అన్నారు. అలాగే మేడిగడ్డ బ్యారేజ్ కి అవసరమైన పెండింగ్లో ఉన్న 353 ఎకరాల భూసేకరణకు ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించి సంబంధిత 12 గ్రామాల భూమి కోల్పోతున్న రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించామని ఇప్పటివరకు 172 అభ్యంతరాలు వచ్చాయని నష్టపరిహారం కోసం ఇరిగేషన్ శాఖకు లేఖ రాశామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం పంప్ హౌస్ లో భూమిని కోల్పోయిన గొల్ల బుద్ధారం గండికామారం రైతులకు పెండింగ్ 13 ఎకరాల భూమికి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్డీవో శ్రీనివాస్, సర్వే ల్యాండ్ ఎడి. సుదర్శన్ రాథోడ్, ఇరిగేషన్ ఎస్ఇ రమణారెడ్డి, ఇఇ లు యాదగిరి, తిరుపతి రెడ్డి, డీఇలు, ఏఇలు, మహదేవపూర్, కాటారం, భూపాలపల్లి, తాసిల్దార్లు శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఇక్బాల్, కలెక్టరేట్ భూమి సేకరణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందుస్తాన్ ఉర్వరక్ ఎండ్ రసాయన్ లిమిటెడ్ యొక్క మూడు యూనిట్లకు న్యూ ఇన్వెస్ట్మెంట్ పాలిసి-2012వర్తింపు ను పొడిగించేటందుకు ఆమోద

న్యూఢిల్లీ, మార్చి 22:హిందుస్తాన్ ఉర్వరక్ ఎండ్ రసాయన్ లిమిటెడ్ (హెచ్ యుఆర్ఎల్) కు గోరఖ్ పూర్, సింద్ రీ మరియు బరౌని ల లో ఉన్నటువంటి మూడు యూనిట్ లకు న్యూ ఇన్ వెస్ట్ మంట్ పాలిసి (ఎన్ఐపి)-2012 యొక్క వర్తింపు ను పొడిగించడానికి గాను ఎరువుల విభాగం తీసుకు వచ్చిన ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది.

హెచ్ యుఆర్ఎల్ ను 2016వ సంవత్సరం లో జూన్ 15వ తేదీ నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఇది కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), ఎన్ టిపిసి లిమిటెడ్ (ఎన్ టిపిసి) మరియు ఇండియన్ ఆయిల్ కార్ పొరేశన్ (ఐఒసిఎల్) లు నెలకొల్పిన జాయింట్ వెంచర్ కంపెనీ గా ఉంది. హెచ్ యుఆర్ఎల్ ప్రతి ఏడాది లో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల స్థాపిత సామర్థ్యం కలిగిన గ్యాస్ ఆధారితమైన యూరియా ప్లాంటుల ను నెలకొల్పడం ద్వారా ఎఫ్ సిఐఎల్ కు చెందిన గోరఖ్ పూర్ మరియు సింద్ రీ యూనిట్ లను, జిఎఫ్ సిఎల్ కు చెందిన బరౌనీ యూనిట్ ను పునరుద్ధరిస్తున్నది. ఈ మూడు హెచ్ యుఆర్ఎల్ యూరియా ప్రాజెక్టుల వ్యయం 25.120 కోట్ల రూపాయలు. హెచ్ యుఆర్ఎల్ యొక్క ఈ మూడు యూనిట్ లకు సహజ వాయువు ను జిఎఐఎల్ సరఫరా చేస్తున్నది. యూరియా రంగం లో స్వయంసమృద్ధి ని సాధించడం కోసం మూసివేత బారిన పడ్డ ఎస్ సిఐఎల్/హెచ్ఎఫ్ సిఎల్ ల తాలూకు యూరియా యూనిట్ లను పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకొన్న కార్యక్రమం లో హెచ్ యుఆర్ఎల్ తాలూకు ఈ అత్యంత ఆధునిక ప్లాంటు లు ఒక భాగంగా ఉన్నాయి. ఈ మూడు యూనిట్ లు పనిచేయడం మొదలుపెట్టాయంటే దేశం లో 38.1 ఎల్ఎమ్ టిపిఎ మేర కు స్వదేశీ యూరియా ఉత్పాదన పెరిగిపోవడమే కాకుండా యూరియా ఉత్పాదన లో భారతదేశం 'ఆత్మనిర్భరత' ను సంతరించు కోవాలన్న ప్రధాన మంత్రి ఆలోచన కూడా సాకారం కావడం లో కూడాను తోడ్పాటు అందగలదు. ఈ ప్రాజెక్టు తో రైతుల కు ఎరువు లభ్యత మెరుగుపడడం ఒక్కటే కాకుండా, దేశం లో ప్రజల కు ఆహార భద్రత కు పూచీ పడడానికి తోడు గా రహదారులు, రైలు మార్గాలు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు మొదలైన మౌలిక సదుపాయాల సంబంధి అభివృద్ధి కూడా చోటు చేసుకోవడం వల్ల ఆ ప్రాంతం లో ఆర్థిక వ్యవస్థ కు దన్ను లభిస్తుంది. హెచ్ యుఆర్ఎల్ యొక్క మూడు యూనిట్ లలో విభిన్నమైనటువంటి అరుదైన విశిష్టతలు ఉన్నాయి, వాటి లో డిసిఎస్ (డిస్ట్రిబ్యూటెడ్ కంట్రోల్ సిస్టమ్), ఇఎస్ డి (ఇమర్జెన్సి శట్ డౌన్ సిస్టమ్) ల తో కూడివుండేటటువంటి ఉత్కృష్ట విస్ఫోట నిరోధం నియంత్రణ విభాగం మరియు పర్యావరణ నిఘా ప్రణాళిక లు జత య్యాయి. ఈ ప్లాంటుల లోపలి నుంచి వ్యర్థ జలాల ను బయట మరో చోటు కు పారించడం జరుగదు. అత్యంత ప్రేరణదాయకమైనటువంటి, సమర్పణ భావం కలిగినటువంటి, మంచి శిక్షణ ను పొందినటువంటి ఆపరేటర్ లు ఈ వ్యవస్థల ను నడుపుతారు. హెచ్ యుఆర్ఎల్–గోరఖ్ పూర్ యూనిట్ లో భారతదేశం లోని ఒకటో 65 మీటర్ ల పొడవైనటువంటి మరియు 2 మీటర్ ల వెడల్పయినటువంటి ఎయర్ ఆపరేటెడ్ బులెట్ ప్రూఫ్ రబర్ డ్యామ్ ను ఏర్పాటు చేయడమైంది.

ఈ మూడు యూనిట్ లలో ప్రపంచం లోకెల్లా సర్వశ్రేష్ఠమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడమైంది. వీటి ఉద్దేశమల్లా భారతదేశం లని ఏడు రాష్ట్రాలు.. ఉత్తర్ ప్రదేశ్, బిహార్, ఝార్ ఖండ్, ఛత్తీస్ గఢ్, మధ్య ప్రదేశ్, పశ్చిమ బంగాల్ మరియు ఒడిశా..లలో యూరియా అవసరాల ను తీర్చాలి అనేదే.

## టీ బీజేపీ నాయకులు అసలు తెలంగాణ బిడ్డలేనా? : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, మార్చి 22:వరి ధాన్యం కొనుగోలు అంశంపై రాష్ట్ర బీజేపీ నాయకుల వితండ వైఖరి చూస్తుంటే వీళ్లు అసలు తెలంగాణ బిడ్డలేనా? అని అనిపిస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ధాన్యం సేకరణలో దేశమంతటా ఒకే విధానం ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై రైతుల పక్షాన సీఎం కేసీఆర్ స్పష్టంగా డిమాండ్ చేశారని ఆమె చెప్పారు.

పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు ఒక నీతి..వేరే రాష్ట్రాలకు మరో నీతి ఉండకూదని కవిత పేర్కొన్నారు. పంజాబ్‌లో కొనుగోలు చేసినట్లే తెలంగాణలోనూ వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరారు. వన్ నేషన్-వన్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీని వెంటనే రూపొందించాలని కవిత డిమాండ్ చేశారు.

## మినీ జూ ఏర్పాటుకు రూ. 50 లక్షలు మంజూరు: ఎంపీ సంతోష్

హైదరాబాద్, మార్చి 22: మహబూబ్ నగర్ జిల్లాలో విత్తన బంతులను తయారు చేసి అతి పెద్ద వాక్యంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంగా అవార్డును గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు అంకితమిచ్చారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో గిన్నిస్ సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్ నగర్ జిల్లాలో 2087 ఎకరాలలో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ ను చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ అర్బన్ ఎకో పార్కులో మినీ జూ ఏర్పాటు చేసేందుకు తన నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు సంతోష్ కుమార్ ప్రకటించారు. జిల్లా మహిళా సంఘాలు 2023లో 3 కోట్ల విత్తన బంతులు తయారు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 2 కోట్ల 8 లక్షల 24 వేల విత్తన బంతులను మహిళా సంఘాలు తయారుచేసి చల్లారని చెప్పారు. జిల్లాకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ రావడం గర్వకారణమన్నారు.

## దారుణం : మత్తుమందు కలిపిన డ్రింక్ ఇచ్చి మహిళపై లైంగిక దాడి!

న్యూఢిల్లీ, మార్చి 22: మత్తుమందు కలిపిన డ్రింక్ ఇచ్చి మహిళ (35)పై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి ఉదంతం ఢిల్లీలో వెలుగుచూసింది. 2018లో నిందితుడు తరుణ్ మహజన్‌తో తనకు పరిచయం ఏర్పడిందని ఆపై తనను పెండ్లి చేసుకుంటానని చెప్పాడని బాధితురాలు ఆరోపించింది. ఈ క్రమంలో తనకు మత్తుమందు కలిపిన డ్రింక్ ఇచ్చి తాను స్పృహ కోల్పోగానే లైంగిక దాడికి పాల్పడ్డాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తన ప్రైవేట్ ఫోటోలను కూడా షూట్ చేశాడని తెలిపింది.

తనను పెండ్లి చేసుకునేందుకు నిరాకరించిన నిందితుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన ప్రైవేట్ ఫోటోలను ఇంటర్‌నెట్‌లో పెడతానని బెదిరించాడని ఆరోపించింది. మహిళ ఫిర్యాదు ఆధారంగా నిందితుడు మహజన్‌పై లైంగిక దాడి సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇండియా వైఖరి భిన్నంగా ఉంది: బైడెన్

వాషింగ్టన్, మార్చి 22:: ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా మిత్ర దేశాల వైఖరి అంతా ఒక్కటిగానే ఉందని, కానీ ఒక్క ఇండియా మాత్రమే భిన్నమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు జో బైడెన్ అన్నారు. వాషింగ్టన్‌లో వ్యాపారవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బైడెన్ ఈ వాఖ్యలు చేశారు. అమెరికా నేతృత్వంలోని కూటమి దేశాలను బైడెన్ కీర్తించారు. నాటో, యురోపియన్ యూనియన్, ఆసియా దేశాలు అన్నీ పుతిన్‌కు వ్యతిరేకంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. కానీ ఒక్క భారత్ వైఖరి మాత్రమే మినహాయింపుగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. క్వాడ్ గ్రూప్‌లోని ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా దేశాలు రష్యా తీరును ఖండిస్తున్నాయని, కానీ రష్యా నుంచి డిస్కౌంట్‌లో ఆయిల్ కొనేందుకు సిద్ధమైన ఇండియా విధానం భిన్నంగా ఉన్నట్లు బైడెన్ ఆరోపించారు. యూఎన్‌లోనూ రష్యాకు వ్యతిరేకంగా ఇండియా ఓటు వేయలేదు. నాటోతో పాటు పసిఫిక్ దేశాలన్నీ ఐక్యంగా ఉన్నట్లు చెప్పారు. క్వాడ్ గ్రూపులో ఇండియా ఒక్కటే మినహాయింపు అని, జపాన్ చాలా తీవ్రంగా రష్యాను వ్యతిరేకిస్తోందని, అలాగే ఆస్ట్రేలియా కూడా ఉందన్నారు.

## షెడ్యూల్డ్ కులాల జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ - ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ



హైదరాబాద్, మార్చి 22:తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, తెలంగాణ షెడ్యూల్డు కులాల సహకార అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26 , 27 వ తేదీలలో షెడ్యూల్డ్ కులాల జర్నలిస్టుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ఈ నెల 26 , 27 న జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఆడిటోరియం, మసాబ్ ట్యాంక్ హైద్రాబాదు లో తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రతి రోజు ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు కొనసాగుతాయని, శిక్షణ పూర్తి చేసిన జర్నలిస్టులకు సర్టిఫికేట్లను అందజేస్తారని ఆయన తెలిపారు. శిక్షణ తరగతులలో భాగంగా వృత్తి నైపుణ్యం పెంపొందించే విధంగా తెలంగాణ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని అన్నారు. శిక్షణకు హాజరయ్యే జర్నలిస్టులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తారని అన్నారు.

ఈ శిక్షణా తరగతులను జిల్లాలోని ఎస్సీ జర్నలిస్టులందరూ సద్వినియోగపర్చుకోవాలనిఆయన కోరారు. జిల్లా నుండి శిక్షణకు హాజరయ్యే ఔత్సాహిక జర్నలిస్టులు ఈనెల 23 సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల అధికారి (ఆఖఖీూ) రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎంపీగా అఖిలేశ్ యాదవ్ రాజీనామా



న్యూఢిల్లీ, మార్చి 22:ఎంపీ అఖిలేశ్ యాదవ్ ఇవాళ లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ ఓం బిర్లాకు అందించారు. ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కర్హల్ నియోజకవర్గం నుంచి ఆయన విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆజామ్‌ఘర్ ఎంపీగా అఖిలేశ్ ఎన్నికయ్యారు. ఎంపీగా రాజీనామా చేసిన అఖిలేశ్ ఇక నుంచి యూపీ సీఎం ఆదిత్యనాథ్‌ను అసెంబ్లీలో ఢీకొట్టనున్నారు. 403 స్థానాలు ఉన్న యూపీలో .. అఖిలేశ్ పార్టీ 111 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఒంటరిగా 255 సీట్లు కైవసం చేసుకున్నది.

## నల్లా కనెక్షన్లు ఇప్పిస్తాం: మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, మార్చి 22: పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని స్పాంజిల్లా కాలనీ వాసుల ఇళ్లకు వ్యక్తిగత మంచినీటి నల్లా కనెక్షన్లను ఇప్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీవాసులు, మేయర్ జక్కా వెంకటరెడ్డిల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని జలమండలి అధికారులకు ఆయన సూచించారు. కాలనీలో అందరూ కలసికట్టుగా ఉండి ఉల్లాసంగా, ఉత్సాహంగా అన్ని పండుగలు నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

మేయర్ జక్కా వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులకు వ్యక్తిగత మంచినీటి కనెక్షన్లు ఇస్తామన్నారు. కాలనీ ప్రతినిధులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చరణ్, భాస్కరరావు, దేవదానం తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ మహేశ్వరి మహేశ్, వాటర్ బోర్డు స్థానిక అధికారులు హాజరయ్యారు. సొసైటీ ప్రతినిధులు మంత్రి, మేయర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు.

## 9 మంది వ్యాపారవేత్తల ఇళ్లలో ఏసీబీ సోదాలు.. భారీగా బంగారం పట్టివేత

బెంగళూరు,మార్చి 22:: కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఏసీపీ అధికారులు పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. బెంగళూరులోని ప్రభుత్వోద్యోగులను ప్రభావితం చేసినట్లు అనుమానిస్తున్న తొమ్మిది మంది వ్యాపారవేత్తల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మంగళవారం ఉదయం దాడులు నిర్వహించింది. మధ్యవర్తులు, ఏజెంట్ల ద్వారా బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (బిడిఎ) అక్రమాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

బెంగళూరులోని ఆర్టీ నగర్‌లోని ఓ వ్యాపారి నివాసం నుంచి 4.960 కేజీల బంగారం, 15.02 కేజీల వెండి, 61.9 గ్రాముల వజ్రాలును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారం రోజుల క్రితం కర్ణాటకలోని 75 ప్రాంతాల్లో 400 మంది ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న 18 మంది ప్రభుత్వ అధికారుల నివాసాలపై అవినీతి నిరోధక శాఖ దాడులు చేసింది. రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్, శివానంద్ పి శరణప్ప ఖేడగి నివాసంలో 3 కిలోల గంధాన్ని కనుగొన్నారు. నవంబర్ 2021 లో జరిగిన ఇలాంటి సంఘటనలో ఏబీసీ అధికారుల దాడి సమయంలో పీడబ్ల్యూడీ ఇంజినీర్ ఇంట్లో నీటి పైపులో నింపిన నగదును తవ్వడం చూసిన వీడియో వైరల్ అయింది. కరెన్సీ నోట్లు రూ. 13.5 లక్షలు, బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు.

## ఎస్సారెస్పీ స్థలం ఎల్ఎండిలో మెడికల్ కళాశాల నిర్మించాలి

-మంత్రి గంగులకు..ఎమ్మెల్యే రసమయికి టీఆర్ఎస్ నేత అస్మత్ అలీ విజ్ఞప్తి...



కరీంనగర్ ,మార్చి 22: (నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన మెడికల్ కాలేజ్ ను నగర శివారులోని,సకల జనులందరికి అనువైన, అనుకూల ప్రాంతమైన ఎల్ఎండి మహాత్మా నగర్ లోని విశాలమైన ఎస్సారెస్పీ స్థలంలో నిర్మించేలా చొరవ తీసుకోవాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మీర్జా అస్మత్ అలిబేగ్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ను, ఎమ్మెల్యే రసమయిని కోరారు. మంగళవారం అస్మత్ ఎల్ఎండి లో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎండి క్వార్టర్స్ నిరుపయోగంగా ఉన్నాయని, విశాలమైన 20 ఎకరాలకు పైగా స్థలం ఉందని, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చే వారికి రవాణా పరంగా, నగరానికి దగ్గరగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో, హైదరాబాద్ రోడ్ లో అన్ని రకాలుగా అనుకూలంగా, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎకరాల కొద్దీ స్థలం నిరుపయోగంగా ఉందని అట్టి స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆలోచన చేయాలని మంత్రి గంగులను, ఎమ్మెల్యే రసమయిని కోరారు.

## ఈవీఎల్ఈసి సెంటర్ ను పరిశీలించిన డీఈవో రాధాకిషన్



వేములవాడ, 22:(నేటినిజం ప్రతినిధి):: వేములవాడ పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రములోని ఈఎల్ఈసి సెంటర్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధించాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటి ఆధ్వర్యంలో ఈఎల్ఈసి

కోర్సును అన్ని ప్రభుత్వ పాఠశాలలోని ఎస్జిటి సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఎల్ ఎఫ్ హెచ్ఎంలకు శిక్షణ కార్యక్రమమును మూడు విడతలుగా ఈ నెల 22 వ తేది నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు జరుగునని సూచించారు. ఈ కార్యక్రమము ద్వారా నేర్చుకొన్న అంశాలను పాఠశాలలో ఆంగ్లములో విద్యను అందించుటకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కోర్సు డైరెక్టర్ జి విఠల్, కోర్సు హాజరు పరిశీలకురాలు బికె ఉమరాణి, మెంటర్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పోలవరానికి చంద్రబాబు పనులే శాపం - సీఎం జగన్



అమరావతి, మార్చి 22:పోలవరంపై అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు చేసిన పనులు పోలవరానికి శాపంగా మారాయన్నారు సీఎం జగన్. అసంపూర్తిగా కాఫర్ డ్యామ్ లు ఉన్నాయని చెప్పారు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు పనులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఓ ప్లానింగ్, పద్దతి లేనే లేదన్నారు. స్పిల్ వే కట్టడంలో బాబు తప్పులు చేశారన్నారు. పోలవరం పూర్తవుతోందంటే చంద్రబాబుకి కడుపుమంట అని జగన్ విమర్శించారు. చంద్రబాబు చేసిన పనులు పోలవరానికి శాపంగా మారాయన్నారు..ప్రాజెక్టు డిజైన్ ప్రకారం నదిని కుడివైపు మళ్లించాలన్నారు.మళ్లించడానికి ముందే స్పిల్ వే పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. 14ఏళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి చంద్రబాబు..మంచి చేశానని చెప్పుకోవడానికి ఆయనకి ఒక్కటీ లేదన్నారు.

## నరేంద్ర మోదీ నాయకత్వంలో తొలిసారిగా ఢిల్లీలో జాతీయ యుద్ధ స్మారకాన్ని దర్శించిన పద్మ అవార్డు గ్రహీతలు

న్యూఢిల్లీ, మార్చి 22:రాష్ట్రపతి భవన్ లో నిన్న జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ 2022 సంవత్సరానికి రెండు పద్మవిభూషణ్, ఎనిమిది పద్మభూషణ్ మరియు 54 పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. మార్చి 28వ తేదీన మరి కొన్ని పురస్కారాలను ప్రదానం చేయడం జరుగుతుంది.

నిన్న పురస్కారాలను స్వీకరించిన వారికి ఈ రోజు శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మరో అరుదైన గౌరవాన్ని అందించింది. ఢిల్లీలో జాతీయ యుద్ధ వీరుల సంస్మరణ స్థలాన్ని సందర్శించేందుకు వీరికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అసువులు బాసిన వారి స్మారకార్థం వారి పేర్లను లిఖించి యుద్ధ స్మారకాన్ని నెలకొల్పడం జరిగింది. జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించిన పద్మ పురస్కార గ్రహీతలు వీరుల త్యాగాలను విని చలించి పోయారు. జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించేందుకు తమకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. దేశ రాజధాని లో ఏర్పాటు చేసిన యుద్ధ స్మారకాన్ని సందర్శించేందుకు పెద్దలు, పిల్లలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని వారు అభినందించారు. జాతీయ యుద్ధ స్మారకం మరింత ప్రచారం పొందాలని ఆకాంక్షించారు. యుద్ధ స్మారకాన్ని సందర్శించడం ద్వారా ప్రజల్లో దేశభక్తి పెరుగుతుందని, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్న పట్టుదల కలుగుతుందని, ధైర్య సాహసాలు, త్యాగ స్ఫూర్తి అలవారుతాయని పద్మ పురస్కార గ్రహీతలు పేర్కొన్నారు. యుద్ధ వీరుల స్మారక స్థూపాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2019 ఫిబ్రవరి 19న జాతికి అంకితం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వీర సైనికులు చేసిన త్యాగాలకు ప్రతి రూపంగా యుద్ధ వీరుల స్మారక స్థూపం ఏర్పాటయింది. సైనికులు చేసిన త్యాగాలు కలకాలం గుర్తుంటాయని తెలియజేసే విధంగా దీనిలో జ్వాల నిరంతరం వెలుగుతూ ఉంటుంది. జాతీయ దినోత్సవాలతో సహా అన్ని నివాళి వేడుకలు ఢిల్లీలో జాతీయ యుద్ధ వీరుల సంస్మరణ స్థలంలో మాత్రమే జరుగుతున్నాయి. ప్రతి రోజు సాయంత్రం దీనిలో వారసుల ( నెక్స్-ఆఫ్-కిన్ ఔనీఙ) వేడుక జరుగుతుంది, ఈ సందర్భంగా సైనికుడు చేసిన అత్యున్నత త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ అతని వారసులు స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచుతారు. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తమ ఢిల్లీ పర్యటనలో ఢిల్లీలో జాతీయ యుద్ధ వీరుల సంస్మరణ స్థలాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నారు.

వివిధ రంగాలలో గుర్తింపు పొందిన వారిని గుర్తించి కేంద్రం పద్మ పురస్కారాలతో వారిని నిన్న సత్కరించింది. అర్హులను గుర్తించి గౌరవించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎంపిక ప్రక్రియను సమూలంగా ప్రక్షాళన చేసింది. అంకిత భావంతో సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వ్యక్తులను గుర్తించడంపై దృష్టి సారించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మరియు ఆన్‌లైన్ నామినేషన్‌ను ప్రవేశపెట్టి ప్రక్రియను సులభతరం చేయడం జరిగింది. ప్రక్రియ ప్రజలకు అందుబాటులోకి రావడంతో 2022 పద్మ పురస్కారాల కోసం రికార్డు స్థాయిలో 4.80 లక్షల నామినేషన్లు వచ్చాయి. స్వీయ-నామినేషన్, ఆన్‌లైన్ నామినేషన్,గుర్తింపుకు నోచుకోని వారిని పెద్ద సంఖ్యలో గుర్తించి పారదర్శక ఎంపిక ప్రక్రియను అమలు చేయడంతో పద్మ అవార్డులు "పీపుల్స్ పద్మ"గా మారాయి. కేంద్ర హోం వ్యవహారాలు మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ప్రదానోత్సవం తర్వాత పురస్కారాలను అందుకున్న వారిని అభినందించారు. నిన్న న్యూఢిల్లీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు మరియు వారి కుటుంబాలతో ముచ్చటించి వారి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

# మల్లు స్వరాజ్యానికి నివాళులర్పించిన బృందా కారత్

నల్లగొండ, మార్చి 22:: ఇటీవల మరణించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందా కారత్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాయుధ పోరాట వీరనారి, పేద ప్రజల కోసం చివరి వరకు తపించిన మల్లు స్వరాజ్యం మరణం బాధాకరం అన్నారు. ఆమె ప్రజల మనసుల్లో చిరస్థాయిగా జీవించి ఉంటారని పేర్కొన్నారు.కేవలం తెలంగాణ లోనే కాకుండా దేశవ్యాప్తంగా మహిళా పోరాటాలకు స్ఫూర్తి మల్లు స్వరాజ్యం అన్నారు. నైజాంకి వ్యతిరేకంగా, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి నాటి రోజుల్లోనే మహిళల పోరాట పటిమ ను ప్రపం చానికి చాటిన వీరనారి అని ప్రశంసిం చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం బందూకు పట్టి పోరాటం చేశారన్నారు. జీవించినంత కాలం ప్రజల కోసం,



పోరా టాలే జీవితం గా స్వరాజ్యం నిలిచా ర న్నా రు.సంప్రదా యాల పేరుతో మహిళ లను ఇంటికే పరిమితం చేసిన కాలం లోనూ ప్రపంచ స్థాయి గెరిల్లా పోరాటంలో ముంద ండి నడిచారు. స్వరాజ్యం ఒక కమ్యూనిస్టుగా.. మార్క్సిస్టుగా నిరంతర పోరాటశీలిగా నిలిచారని ఆమె తెలిపారు. దేశ వ్యాప్తంగా భవిష్యత్ ఉద్యమాలకు స్వరాజ్యమే మా స్ఫూర్తి అని తెలిపారు.

# జాతీయస్థాయికి నల్లమల కీర్తి

### దర్శనం మొగిలయ్య, గరికపాటి నర్సింహారావుకు పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేత

హైదరాబాద్, మార్చి 22 తెలంగాణకు చెందిన ప్రముఖ కిన్నెరమెట్ల జానపద కళాకారుడు దర్శనం మొగిలయ్య సోమవారం ఢిల్లీలో పద్మశ్రీ అవార్డును అందుకొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అవార్డును అందుకొనే ముందు మొగిలయ్య రాష్ట్రపతి భవన్‌లో ఆశీనులైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులకు అభివాదం చేశారు.

అనంతరం రాష్ట్రపతి నుంచి అవార్డును అందుకొంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనకు ఇంతటి గౌరవం దక్కుతుందని కలలో కూడా ఊహించలేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తన కళను గుర్తించడం వల్లనే తనకు స్థాయిలో గుర్తింపు లభించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది వివిధ రంగాల్లో విశేష సేవలందించిన 128 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో తొలివిడతగా సోమవారం ఇద్దరికి పద్మవిభూషణ్, 8 మందికి పద్మభూషణ్, 54 మందికి పద్మశ్రీ పురస్కారాలను అందజేశారు. మొగిలయ్యతోపాటు తెలుగువారైన సుంకర వెంకట ఆదినారాయణరావు (మెడిసిన్), గరికపాటి నర్సింహారావు (లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్), గోసవీడు షేక్ హసన్ సాహిబ్ (కళలు) పద్మశ్రీ పురస్కారాలను అందుకొన్నారు. తెలంగాణకు చెందిన రామచంద్రయ్య, పద్మజారెడ్డి, కృష్ణ ఎల్లా, సుచిత్ర ఎల్లా ఈ నెల 28న రెండో విడతలో పద్మ అవార్డులను అందుకోనున్నారు.



# టీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

వరంగల్, మార్చి 22వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునూర్ బీజేపీకి చెందిన ఖిలా వరంగల్ సొసైటీ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి సహా సుమారు 50 మంది బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో టీఆరెఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని నాయకులకు సూచించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు.

## జే బ్రాండ్లపై చర్చకు పట్టు: ఏపీ మండలి చైర్మన్ కు టీడీపీ ఎమ్మెల్సీల లేఖ




అమరావతి, మార్చి 22:ఏపీ మండలి ఛైర్మన్‌కు టీడీపీ ఎమ్మెల్సీలు లేఖ రాశారు. జంగారెడ్డి గూడెం మరణాలు సహా ఏపీలో సరఫరా అవుతోన్న మద్యం నాణ్యతపై చర్చ జరపాలని ఎమ్మెల్సీలు కోరారు. ఏపీలో నాసిరకం మద్యం.. హానికారకమైన మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. జే బ్రాండ్ల నుండి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉభయ సభల్లో ప్రభుత్వం చర్చకి అంగీకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జే బ్రాండ్లలో ప్రజలు ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయని ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలోనే వారం రోజుల్లో 28 మందికి పైగా సారా తాగేవాళ్లు మృతి చెందారని తెలిపారు.

ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలోనూ జే బ్రాండ్ బాధితులు చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకొచ్చిన ప్రభుత్వమే మద్యం వ్యాపారం ఆరంభించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగా, సోమవారం ఏపీ శాసన మండలిలో మద్యం వ్యవహారంపై తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది, వైఎస్సార్‌సీపీ, టీడీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అక్రమ మద్యంపై టీడీపీ నేత నారా లోకేష్ నేతృత్వంలోని తెలుగుదేశం ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఎన్నికల సమయంలో నిషేధం విధించే హామీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# తెలంగాణలో జాతీయ భద్రతా కళాశాల బృందం పర్యటన




హైదరాబాద్, మార్చి 22:తెలంగాణలో జాతీయ భద్రతా కళాశాల (నేషనల్ డిఫెన్స్ కాలేజ్- ఢిల్లీ) ప్రతినిధి బృందం పర్యటిస్తుంది. క్షేత్ర పర్యటనలో భాగంగా 15 మందితో కూడిన కేంద్ర బృందం తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధ్యయనం చేస్తోంది. మేడ్చల్ జిల్లా కండ్లకోయ ఆక్సిజన్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం సందర్శించింది. తెలంగాణకు హరితహారం ద్వారా అమలు చేస్తున్న జంగల్ బచావో జంగల్ బడావో కార్యక్రమాలను జాతీయ బృందానికి పీసీసీఎఫ్ ఆర్. ఎం. డోబ్రియల్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరిత కార్యక్రమాలు, అటవీ పునరుద్ధరణపై కేంద్ర బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని జాతీయ భద్రతా కళాశాల బృందం అభినందించింది.

## ట్రాఫిక్ చలాన్ల రాయితీతో కాసుల వర్షం.. ప్రభుత్వ ఖజానాకు రూ. 112.98 కోట్లు ఆదాయం



హైదరాబాద్, మార్చి 22:ట్రాఫిక్ పోలీసులు అమలు చేస్తున్న రాయితీకి విశేష స్పందన వస్తోంది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ చలాన్ల క్లియరెన్స్ వేగవంతంగా జరుగుతోంది. ట్రాఫిక్ చలాన్ ల క్లియరెన్స్ తో ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల నిధులు వచ్చాయి. మార్చి 1న నుంచి ఇప్పటివరకు 1.2 కోట్ల చలాన్లను క్లియర్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఖజానాకు ఇప్పటి వరకు రూ. 112.98 కోట్లు జమ అయ్యాయి. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 63 లక్షల చలాన్లు క్లియరెన్స్ కాగా, రూ. 49.6 కోట్ల ఆదాయం వచ్చింది. సైబరాబాద్ పరిధిలో 38 లక్షల చలాన్లు క్లియరెన్స్ కాగా, రూ. 45.8 కోట్లు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 16 లక్షల చలాన్లు క్లియరెన్స్ కాగా, రూ. 15.3 కోట్లు జమ అయ్యాయి.

మార్చి 1 నుంచి ఈ సదుపాయం అమల్లోకి రాగా ఈనెల 31 వరకు అందుబాటులో ఉండనుంది. టూవీలర్, త్రీవీలర్ వాహనాలకు 75 శాతం, ఆర్టీసీ బస్సులకు 70 శాతం, కార్లు, హెవీ మోటార్ వెహికిల్స్‌కు 50శాతం? తోపుడు బండ్లకు 80 శాతం, నోమాస్క్ కేసులకు 90 శాతం రాయితీ కల్పించారు. డిసెంబర్ 2021 వరకు 80లక్షల పెండింగ్ చలాన్లు ఉన్నాయని తేల్చిన పోలీసులు.. పెండింగ్ చలాన్ క్లియరెన్స్ కోసం బంపర్ ఆఫర్ తీసుకొచ్చారు. వన్ టైమ్ డిస్కౌంట్ పేరుతో పెట్టిన చలాన్ల క్లియరెన్స్‌కు ప్రజల నుండి విశేష స్పందన వస్తోంది.

# వైభవంగా యాదాద్రిలో పంచ కుండాత్మక యాగం



యాదాద్రి భువనగిరి, మార్చి 22:(: యాదాద్రిలో ప్రధానార్చక బృందం పంచకుండాత్మక మహా యాగాన్ని వైభవంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు శాంతిపారం, అవధారలు, యాగశాలలో చతుస్థానార్చన, ద్వార తోరణ ధ్వజకుంభారాధనలు, అగ్నిమధనం, అగ్ని ప్రతిష్ట, యజ్ఞం ప్రారంభం, విశేష యజ్ఞ హవనములు, మూలమంత్ర హవనములు, నిత్యలఘుపూర్ణాహుతి చేపట్టనున్నారు. సామూహిక శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యవిశేష హోమములు, బింబ పరీక్ష, మన్నోమాన శాంతిహోమం, నవకలశ స్నపనం నిత్య లఘుపూర్ణాహుతిని చేపట్టనున్నారు. ఈ ఉదయం నిర్వహించిన పంచకుండాత్మక మహా యాగంలో కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

సాయంత్రం 6 గంటల నుంచి.. సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య విశేష హోమాలు, బింబ పరీక్ష, మన్నోమాన శాంతిహోమం, నవకలశ స్నపనం, నిత్య లఘు పూర్ణాహుతి నిర్వహించనున్నారు.

## శహీద్ దివస్ సందర్భంలో కోల్‌కాతాలో గల విక్టోరియా మెమోరియల్ హాలు లోబిప్లొబీ భారత్ గేలరీని ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 22:శహీద్ దివస్ సందర్భం లో, కోల్ కాతా లోని విక్టోరియా మెమోరియల్ హాల్ లో గల బిప్లొబీ భారత్ గేలరీ ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చి నెల 23 వ తేదీ న సాయంత్రం 6 గంటల కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు. కార్యక్రమం కొనసాగే క్రమం లో అక్కడ హాజరైన జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించనున్నారు.

స్వాతంత్ర్య పోరాటం లో క్రాంతికారుల తోడ్పాటు ను మరియు బ్రిటిషు వలస హయాము కు వ్యతిరేకం గా వారు జరిపిన సాయుధ ప్రతిఘటన ను ఈ చిత్రశాల లో గమనించవచ్చును. స్వాతంత్ర్య ఉద్యమాని కి సంబంధించిన ప్రధాన స్రవంతి కథనం లో ఈ పక్షాని కి ఇవ్వవలసిన అటువంటి స్థానాన్ని ఇవ్వడం జరుగలేదు. 1947వ సంవత్సరం లో పరాకాష్ఠ కు చేరుకొన్న అన్ని ఘటన ల సమగ్ర చిత్రణ ను ఆవిష్కరించడం తో పాటు విప్లవకారులు పోషించిన మహత్త్వపూర్ణమైన పాత్ర ను గురించి కూడా ప్రముఖం గా పేర్కొనాలి అనేదే ఈ కొత్త ప్రదర్శన శాల ను ఏర్పాటు చేయడం లోని ఉద్దేశం గా ఉంది.

బిప్లొబీ భారత్ గేలరీ లో విప్లవ ఉద్యమాని కి ప్రేరణ ను అందించినటువంటి రాజకీయ పరమైన మరియు బౌద్ధిక పృష్ఠభూమి ని ఆవిష్కరించడమైంది. చిత్రశాల లో విప్లవ ఉద్యమం యొక్క జన్మ, క్రాంతికారుల ద్వారా మహత్త్వపూర్ణ సంఘాల నిర్మాణం, ఉద్యమం యొక్క వ్యాప్తి, ఇండియన్ నేశనల్ ఆర్మీ యొక్క స్థాపన, నౌకాదళం తిరుగుబాటు యొక్క తోడ్పాటు తదితర అంశాల ను కళ్లకు కట్టినట్టు వివరించడం జరుగుతుంది.

## ప్రపంచ జల దినం సందర్భంలో నీటి యొక్క ప్రతి చుక్కను ఆదా చేయాలి

న్యూఢిల్లీ, మార్చి 22:ప్రపంచ జల దినం సందర్భం లో ప్రతి ఒక్క నీటి చుక్క ను ఆదా చేయాలి అనే సంకల్పాన్ని స్వీకరించండి అంటూ ప్రజల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. నీటి ఆదా దిశ లో కృషి చేస్తున్న వ్యక్తులను మరియు సంస్థల ను ప్రధాన మంత్రి ప్రశంసించారు.

"జల సంరక్షణ అనేది గత కొద్ది సంవత్సరాల లో ఒక ప్రజా ఉద్యమం గా మారిపోయింది; అంతేకాకుండా, సరికొత్త ప్రయాసల ద్వారా దేశం లోని అన్ని ప్రాంతాల లోను ఇది ఆచరణరూపం దాల్చడం చూస్తే సంతోషం వేస్తోంది. నీటి ని ఆదా చేసే దిశ లో శ్రమిస్తున్నటువంటి వ్యక్తుల ను మరియు సంస్థల ను నేను ప్రశంసిస్తున్నాను."

ప్రపంచ జల దినం సందర్భం లో, రండి, మనం ప్రతి ఒక్క నీటి చుక్క ను ఆదా చేయడం కోసం మన సంకల్పాన్ని పునరుద్ఘాటిద్దాం. మన దేశం జల సంరక్షణ మరియు స్వచ్ఛ మైన తాగు నీటి ని మన పౌరుల కు అందేటట్టు పూచీపడటం కోసం జల్ జీవన్ మిశన్ వంటి అనేక చర్యల ను చేపడుతున్నది."

మాతృమూర్తుల మరియు సోదరీమణుల జీవనాన్ని సులభతరం చేయడం లో జల్ జీవన్ మిశన్ అత్యంత ప్రభావవంతం అయినటువంటిది గా నిరూపితమవుతోంది. ప్రజలందరి భాగస్వామ్యం తో ప్రతి ఇంటికీ నల్లా నీటి ని అందించాలి అనేటటువంటి సంకల్పం నెరవేరగలదు."

"రండి. మనం అందరం కలసి జల సంరక్షణ ను ముందుకు తీసుకుపోవాలి, అలాగే ఈ భూమి ని చిరకాలం మనుగడ సాగించేందుకు వీలు గా తీర్చిదిద్దడం లో మన వంతు తోడ్పాటు ను అందిద్దాం. నీటి తాలూకు ప్రతి బిందువు ను ఆదా చేయడం వల్ల మన ప్రజల కు సాయపడినట్లు అవుతుంది మరి మన ప్రగతి జోరు అందుకొంటుంది." అని పేర్కొన్నారు.



